RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

KKR NEWS

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103



ప్రచురణ : హైదరాబాద్, | గురువారం 28-12-2023 | సంపుటి :01 | ఎడిటర్ : బిర్రు కరుణాకర్ | సంచిక : 04 | పేజీలు : 4 | వెల : 5-00


## భూమా అఖిలప్రియను అడ్డుకున్న పోలీసులు..

ఆళ్లగడ్డలో ఉద్రిక్తత



ఆళ్లగడ్డ: **జర్నలిస్ట్ వార్త** మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ను పోలీసులు అడ్డుకోవడంతో ఆళ్లగడ్డలో ఉద్రిక్తత నెలకొంది. దోర్నిపాడు మండలం భాగ్యనగరం గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో పాల్గొనేందుకు బయల్దేరారు. అప్పటికే ఆగ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో జరుగుతోందని, ఎమ్మెల్యే గంగుల పాల్గొన్నారని పోలీసులు తెలిపారు. శాంతి భద్రతల సమస్య వస్తుందని, ఆ గ్రామానికి వెళ్లొద్దని పోలీసులు అడ్డుకు న్నారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తాను భాగ్యనగరం

వెళ్లాల్సిందేనని అఖిలప్రియ పట్టుబ ట్టారు. దీంతో ఆమెను ముందస్తుగా అరెస్టు చేస్తున్నట్టు పోలీసులు ప్రకటించారు. అరెస్టు చేసేముందు

ఎందుకు నోటీసు ఇవ్వలేదని అఖిలప్రియ పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

## కాంగ్రెస్ హామీలపై అనుమానాలు

### రైతుబంధు ఇంకా జమకాలేదు - నిరుద్యోగ భృతిపై స్పష్టత లేదు: కవిత

హైదరాబాద్,డిసెంబర్27 **జర్నలిస్ట్ వార్త**
తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండు గ్యారెంటీలను అమలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ÷లుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకాలు చేశారు. అయితే మిగిలిన నాలుగు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు. ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని తెలంగాణ మంత్రులు చెబుతున్నారు. దీనికి సంబంధించి ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రజా పాలన పేరుతో లబ్దదారుల నుంచి దరఖాస్తులు తీసుకునేందుకు కార్యచరణను రూపొందించారు. ఈకార్యక్రమం డిశంబర్ 28 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేయాలన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు, మూడు అంశాల పట్ల గ్రామాల్లో ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.. ఈ అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నానన్నారు. రాష్ట్రంలో 44 లక్షల మంది పెన్షన్ దారులు వున్నారని చెప్పారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వారికి నెలకు ఇస్తామన్న రూ. 4000 నేరుగా ఇవ్వొచ్చు అని సూచించారు. ప్రతి నెలా పెన్షన్ తీసుకునే వారిని కొత్తగా అర్జీ పెట్టుకోండి అనడం సరైంది కాదన్నారు. రైతుల అకౌంట్‌లో రైతు బంధు ఇప్పటి వరకూ జమ



చెయ్యలేదని తెలిపారు. ఎప్పుడు తమ పెట్టుబడి సాయం అందుతుందా అని రైతులు ఎదురుచూస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. రైతులకు ఇస్తామన్న రైతు బంధు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే ఈరోజు కాంగ్రెస్ తన ప్రజాపాలనకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసింది. ఇందులో ముఖ్యమంత్రితో పాటూ పలు శాఖల మంత్రులు పాల్గొన్నారు. దీనిపై కూడా కవిత స్పందించారు. ఈరోజు రిలీజ్ చేసిన అప్లికేషన్‌లో నిరుద్యోగ భృతికి దరఖాస్తు చేసుకోండి అని ఎక్కడ లేదు. అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి ఇస్తామని చేసిన హామీ మేరకు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో చలితీవ్రత

- గణనీయంగా పడిపోతున్న రాత్రి ఉష్ణోగ్రతలు
-విశాఖ వద్ద పొగమంచుతో వాహనాల ఢీ



వివరాలు 2లో

## విద్యారంగానికి సిఎం జగన్ అధిక ప్రాధాన్యం


- ట్యాబ్‌ల పంపిణీపై ఎమ్మెల్యే రాపాక



వివరాలు 2లో

## నేడు బెంగుళూరుకు చంద్రబాబు


- భారీగా ఏర్పాట్లు చేసిన కన్నడ టిడిపి



వివరాలు 2లో

# గడీల పాలనను ప్రజల చెంతకు తెచ్చాం

- ప్రజల సమస్యలు అన్నీ పరిష్కరిస్తాం
- కొత్త రేషన్ కార్డులు లేని వారూ దరఖాస్తు చేసుకోవచ్చు
- అవసరమైన వారికి కార్డులూ ఇస్తాం
- మేడిగడ్డపై విచారణ సాగుతోంది
- అప్పులకుప్పను చేసి...ఖాళీ బిందెలు ఇచ్చారు
- లక్షకోట్లలో కెసిఆర్ నుంచి లక్ష రాబట్టాం
- అసెంబ్లీలో బావాబామ్మర్దులు తంటాలు పడ్డారు
- 22కొత్త క్రూజర్లు కొని దాచారు
- ఇలాంటివే కెసిఆర్ పెట్టిన ఆస్తులు
- ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగ నియామకాలు చేపడతాం
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,డిసెంబ్27 **జర్నలిస్ట్ వార్త**
గడీల మధ్య ప్రజలకు దూరంగా జరిగిన పాలనను గ్రామాలకు తీసుకువస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజావాణిలో సమస్య పరిష్కారం కాలేదని ఓ మహిళ మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసినట్లు తెలిసింది. బాధిత మహిళకు ఆయన లక్ష సాయం అందించారు. కేటీఆర్ దోచుకున్న లక్షకోట్ల రూపాయల్లో బాధితురాలికి లక్ష ఇచ్చారు. దోచుకున్న సొమ్ము మొత్తం ప్రజలకు చేరేలా చేస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 22 కొత్త కార్లు కొని దాచి పెట్టారని అన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే వాటిని వాడుదామనుకున్నారని చెప్పారు. కెసిఆర్ సంపద సృష్టి ఈ విధంగా ఉందన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టు వెనక్కి పోతే కేంద్రాన్ని నిలదీయలేని వారు ఇవాళ విమర్శలు చేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అన్నారు. అలాగే తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ లేకుండా పరీక్షల పక్రియ జరగదు. టీఎస్‌పీఎస్సీ సభ్యులు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారు. గవర్నర్ నిర్ణయం తీసుకున్నాక కొత్త బోర్డును ఏర్పాటు చేసి ఛైర్మన్, సభ్యులను నియమిస్తాం. అనంతరం ఉద్యోగ నియామకాలు చేపడతాం. గ్రూప్- 2 పరీక్షలపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మేడిగడ్డకు సంబంధించి న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ తర్వాత ఎల్ అండ్ టీ, అధికారుల పాత్ర ఏమిటనేది తేలుతుంది. గత ప్రభుత్వ అవినీతిపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. 6.71లక్షల కోట్లు అప్పులు చేసి నిండా ముంచారు. పరిస్థితుల నుంచి తేరుకుని ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నాం. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబడతాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవం తమైంది. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్ల పరిస్థితిని ముందే ఊహించాం. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటాం. నిధులు దుర్విని యోగం కాకుండా చూస్తే పథకాలకు ఉపయోగపడుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఆరు గ్యారెంటీల అమలు కోసమే ప్రజాపాలన

- ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి యత్నం
-నినాదాలు చేస్తూ వినతిపత్రాల సమర్పణ
-పలుచోట్ల అరెస్ట్ చేసి అడ్డుకున్న పోలీసులు

కరీంనగర్,డిసెంబర్27:జర్నలిస్ట్ వార్త ఆరు గ్యారంటీలు ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయాలన్న లక్ష్యంతో ప్రజాపాలన నిర్వహిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. కొత్త రేషన్ కార్డులపైనా నిర్ణయం తీసుకుంటామన్నారు. రేషన్ కార్డులు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులకు ప్రజాపాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్ చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు హాజరయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని ఎత్తిపోతల పథకాలపై దృష్టి పెడుతానని చెప్పారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. మేడిగడ్డలో జరిగిన అవకతవకలపై పరిశీలించేందుకు డిసెంబర్ 29వ తేదీన వెళు _న్నామని తెలిపారు. 39 రూపాయలకు కిలో చొప్పున బియ్యం కొనుగోలు చేసి.. రూపాయికే అందిస్తున్నామన్నారు. ఆ బియ్యం నాణ్యత మరింత పెరగాలని కోరుకుంటున్నామని చెప్పారు. రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిద్దిపేటజిల్లాలోని హుస్నాబాద్‌లో ప్రజా పాలనపై నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. 28 నుంచి జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన విజయవంతం చేయాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతీ కుటుంబానికి అందేలా దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు. అప్పులపై స్వేద పత్రం విడుదల చేసిన బీఆర్ఎస్ నాయకులు, ముందు కల్వకుంట్ల కుటుంబ ఆస్తులపై సౌధ పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ప్రతీ నెల ఒకటవ తేదీ నుండి ఐదో తేదీలోపు జీతాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# తెలుగు రాష్ట్రాల్లో చలితీవ్రత



విశాఖపట్టణం,డిసెంబ్27: తెలుగు రాష్ట్రాల్లో చలితీవ్రత క్రమంగా పెరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. తెల్లవారి 7 గంటలైనా సూర్యుడు కనిపించని పరిస్తితి నెలకొంది. ఓ వైపు పొగమంచుతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు విపరీతమైన చలితో ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. చలినుంచి ఉపశమనం కోసం చలిమంటలను ఆశ్రయిస్తున్నారు. పొమంచు కమ్మేయడంతో రహదారులు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొమంచు కమ్మేయడంతో రహదారులు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో పొగమంచుకమ్మేసింది. రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీలకు పడిపోయాయి. మరోవైపు యాదాద్రిలోనూ పొగమంచు కమ్మేయడంతో ఇటు స్థానికులు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన పొగమంచు కురుస్తుండటంతో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు స్కూలుకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇటు హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై మంచు కురుస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పొగమంచుకమ్మేయడంతో రహదారులు కనిపించక అవస్థలు పడుతున్నారు. మరోవైపు దట్టంగా అలముకున్న పొగ మంచు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకంటోంది. తెల్లవారుజామును కురుస్తున్న మంచు తుంపరలను ప్రకృతి ప్రేమికులు ఎంజాయ్ చేస్తున్నారు. అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో మంచు కొండలు కాశ్మీరును తలపిస్తున్నాయి. సూర్యోదయం వేళ వెండికొండల్లా మెరుస్తున్న వంజంగి మేఘాలకొండ అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. కాగా పాడేరును దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఇక్కడి ఉష్ణోగ్రతలు 11 డిగ్రీలుగా నమోదు అయ్యాయి. ఇకపోతే పొగమంచు ప్రాణాలు మీదకు తీసుకొస్తోంది. ఉదయాన్ని ప్రయాణించే వాళ్లంతా అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని డ్రైవింగ్ చేయాల్సి వస్తోంది. ఎంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తున్నా ప్రమాదాలు మాత్రం ఆగడంలేదు. మొన్నటికి మొన్న మంచు ప్రభావంతో తెలంగాణలో రెండు ప్రమాదాలు జరిగాయి.

అందులో ఆరుగుగు మృత్యువాత పడ్డారు. ఇప్పుదు వైజాగ్‌లో కూడా అలాంటి ప్రమాదమే జరిగింది. విశాఖ కొమ్మాది కూడలి వద్ద వరుసగా ఐదు వాహనాలు ఢీ కొన్నాయి. ప్రాణ నష్టం మాత్రం జరగలేదు. కొమ్మాది జంక్షన్ వద్ద ముందు ప్రైవేట్ బస్సు , ట్యాంకర్ ఢీ కొట్టింది.

ముంచు కారణంగా ఆ ప్రమాదాన్ని పసిగట్టలేకపోయిన కార్లు కూడా దా వాహనాలను ఢీకున్నాయి. ఏకంగా మూడు కార్లు ఆ వెహికల్స్‌ను ఢీ కొట్టాయి. ఐదు వాహనాలు ఢీ కొన్న ఘటనతో కొమ్మాదిలో పూర్తిగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రమాదానికి అటూ ఇటూ భారీగా వాహనాలు జామ్ అయ్యాయి. అసలే పొగమంచు ఇటు ట్రాఫిక్, చలి కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. గంటల తరబడి రోడ్డుపైనే ఉండిపోవాల్సి వచ్చింది.

# 16వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

మరింత ఉధృతంగా ఆందోళనలు
ఏలూరు ఎమ్మెల్యే ఆళ్లనాని ఇల్లు ముట్టడి

విజయవాడ,డిసెంబ్27: అంగన్వాడీల సమ్మె 16వ రోజుకు చేరింది. ఊరూవాడా అంతటా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వంతో జరిగిన చర్చలు ఫలవంతం కాకపోవడంతో అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగిస్తున్నారు. మంగళవారం ప్రభుత్వం, అంగన్వాడీల సంఘాలకు జరిగిన చర్చల్లో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతరాహితంగా వ్యవహరించింది.తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న సమ్మె బుధవారం 16వ రోజుకు చేరుకుంది. దీనికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి చేయాలని మూడు సంఘాల ఆధ్వర్యంలో నిర్ణయించారు. దీనిలో భాగంగా ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ఇంటి వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీనిలో భాగంగానే మండలంలోని ఇర్రిపాక స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు నివాసాన్ని ముట్టడించి మండుటెండ లో నిరసన తెలిపారు. జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాల అంగన్వాడి వర్కర్లు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ 16 రోజులైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఇంటి వద్ద పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు సుజాత, రత్నం, అనంతలక్ష్మి, గంగాభవాని, రాజేశ్వరి, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ క్యాంప్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు ముట్టడించారు. ఎమ్మెల్యే బయటకొచ్చే సమాధానం చెప్పేంతవరకు కదిలేది లేదని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## ఉరేసుకుని తల్లీకూతుళ్ల ఆత్మహత్య

- ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు

మంచిర్యాల,డిసెంబ్27 మంచిర్యాల జిల్లాలోని మందమర్రిలో విషాదం నెలకొంది. తల్లీకుమార్తె ఇంట్లోనే ఉరేసుకున్నారు. తల్లి, సోదరి శవాలను చూసి తమ్ముడు తల్లడిల్లిపోయాడు. చెన్నైకి చెందిన మురుగన్, ధనలక్ష్మి దంపతులు కొన్నేండ్ల క్రితం మందమర్రికి వలసొచ్చారు. ఈ దంపతులకు కూతురు, కుమారుడు ఉన్నారు. ఇక అప్పడాల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. భర్త పని నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లిన తర్వాత అర్ధరాత్రి సమయంలో ధనలక్ష్మి(36), ఆమె కుమార్తె జీవని(16) ఉరేసుకున్నారు. వారి కుమారుడు సిద్ధూ ఉదయం లేచి చూసేసరికి తల్లి, అక్క శవాలుగా కనిపించడంతో సొమ్మసిల్లి పడిపోయాడు. అనంతరం తమ బంధువులకు సమాచారం అందించాడు

.అయితే ప్రతి రోజు వ్యాపారం ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చే మురుగన్ నిన్న రాత్రి నుంచి ఇంటికి రాకపోవడం, అతడి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ కావడం అనుమానాలను రేకెత్తిస్తోంది. ఘటనాస్థలాన్ని మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ చంద్రకుమార్ పరిశీలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కేంద్ర పథకాలకు స్టిక్కర్లు

జగన్ ప్రభుత్వంపై పురందేశ్వరి విమర్శలు




రాజమండ్రి,డిసెంబర్27: కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లు అంటించుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. రాజమండ్రిలో మెడికల్ కాలేజీ, ఈఎస్ఐ హాస్పిటల్, మోరంపూడి ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నది కేంద్ర ప్రభుత్వమే నన్నారు. కేంద్రం జలజీవన్ మిషన్ కింద 6000 కుళాయి కనెక్షన్లు ఇచ్చిందన్నారు. టూరిజం అభివృద్ధి కోసం రాజమండ్రి నుంచి లంబసింగి హైవే వేస్తున్నామన్నారు. కేంద్రం ఇచ్చిన దబ్బులను జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి పంచుతున్నారని పురందేశ్వరి పేర్కొన్నారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నమైన స్థితిలో ఉందన్నారు. ఇళ్ల స్థలాల పేరుతో మడ అడవులను ధ్వంసం చేస్తున్నారని పురందేశ్వరి తెలిపారు. ప్రభుత్వం విధ్వంసంతో ప్రారంభమై అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వాలు పేర్లు మార్చవద్దని కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. కేంద్ర నాయకత్వం ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ పోటీ చేస్తానని ఆమె పేర్కొన్నారు. వైసీపీ పాలనలో ఏపీ అవినీతిమయంగా మారిందని పురందేశ్వరి పేర్కొన్నారు. ఇకపోతే తమకు ఎపిలో పరిస్థితి అనుకూలంగా ఉందన్నారు. పార్టీ ఆదేశాల మేరకు ఎక్కడ పోటీ చేయాలన్నది ఆధారపడి ఉంటుందని అన్నారు. ఎపిలో బిజెపి గెలుపు అవకాశాలు మెఉగయ్యాయని అన్నారు.

# కోడి పందాలకు మొదలైన ఏర్పాట్లు

**అనుమతులు లేవని అంటున్న పోలీసులు ఎవరికి వారు సంక్రాంతి బరికి రెడీ**

ఏలూరు,డిసెంబర్27: సంక్రాంతి సందర్భంగా కోడి పందేలను నిషేధించే విషయంలో ఎలాంటి సమాచారం లేకపోవడంతో గతంలో ఉన్న ఆదేశాలకు అనగుణంగా పోలీస్ శాఖ కసరత్తు చేస్తోంది. కోడిపందాలపై నిషేధం లేదని ఎవరికి వారు నిర్ణయం చేసుకుంటున్నారు. సంప్రదాయబద్ధంగా పందాలు

నిర్వహించుకుంటే అభ్యంతరం లేదంటున్నారు. అయితే విచ్చలవిడిగా పందాలకు అనుమతులు లేవని అంటున్నారు. ప్జలు పందాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ మేరకు సిఎంతో డిజిపి సమీక్షించే అవకాశాలు ఉన్నాయి.

మరోవైపు వివిధ జిల్లాల్లో కోడిపందాల నిర్వహణ జరక్కుండా ఇప్పటి నుంచే చర్యలకు దిగుతున్నారు. కోడిపందేలపై కఠిన వైఖరి అవలంబించనున్నట్లు పోలీస్ అధికారుల ద్వారా స్పష్టం అవుతోంది. సంక్రాంతి ముగిసే వరకు పుంజులను స్వాధీనం చేసుకుంటారు. కోడి పుంజులకు కత్తులు కట్టే వారిని, పందేల నిర్వాహకులను అదుపులోకి తీసుకుంటారు. ఆయా ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేయనున్నారు. తెలిపారు. నదీ, సముద్ర తీర ప్రాంతాలు, లంకలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఎక్కడెక్కడ పందేలకు కోళు పెంచుతున్నారు, ఏయే ప్రాంతాల్లో పందేలు నిర్వహించే అవకాశం ఉందో సమాచారం తెప్పించుకుని చర్యలు తీసుకుంటారు. మరోవైపు గతంలో ఎవరెవరు కోడిపందేలలో పాల్గొన్నారో వారి వివరాలను సేకరిస్తున్నారు.

పండుగకు కుటుంబ సభ్యులు, బంధువులకు దూరం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. కోడి పందేలకు కత్తులు తయారు చేసేవారు, కత్తులు కట్టే వారి వివరాలు కూడా తమ వద్ద ఉన్నాయని తెలిపారు. వారందరిపై నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు. తిరిగి పందేలకు సిద్ధమైతే చర్యలు తప్పవన్నారు.

గతంలో ఏ ప్రాంతంలో కోడి పందేలు నిర్వహించారు, అందులో ఎవరెవరు పాల్గొన్నారు అనే వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. పాత కేసుల్లో నిందితులకు కౌన్సిలింగ్ ఇస్తామంటున్నారు. పోలీసు హెచ్చరికలు భేఖాతరు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## సంక్రాంతికి ముందు కరోనా భయం

- గ్రామాలకు వెళ్లే సమయంలో టెన్షన్

విజయవాడ,డిసెంబర్27 ఆంధ్రప్రదేశ్‌లో ఏటా అత్యంత వైభవంగా జరుపుకునే పండుగల్లో సంక్రాంతి.. అగ్రస్థానంలో ఉంటుంది. ఈ పండుగకు గ్రామాల్లో హడావిడి అంతాకాదు. కోడి పందాలు హైలెట్ అవుతుంటాయి. ఎంతో సందడిగా, ఆటపాటలతో, అందాల ముగ్గులతో పిండివంటలతో అత్యంత వైభవంగా జరుపుకునే సంక్రాంతి పండుగకుగాను ప్రతి ఒక్కరూ గ్రామాలు చేరుకుంటారు. అయితే కరోనాతో ఇప్పుడు మరోమారు పండగపై నీలినీడలు కమ్ముకుంటాయా అన్న ఆందోళన వస్తోంది. కొత్త వేరియంట్ వ్యాప్తితో ఇప్పుడు మళ్లీ భయాలు మొదలయ్యాయి. ఈ ఏడాది కూడా సంక్రాంతి కోసం పాఠశాలలకు సెలవులను ప్రకటించింది ప్రభుత్వం. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు జనవరి 11 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు ఉండనున్నాయి. జనవరి 17న తిరిగి స్కూళ్లు తెరుచుకుంటాయి. ఈ విద్యా సంవత్సరం మొత్తంలో 220 రోజులు పాఠశాలలు పనిచేయనుండగా.. 80 రోజులు సెలవులు ఉంటాయి. జూనియర్ కళాశాలలకు జనవరి 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉండనున్నాయి. అయితే ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక తెలంగాణలో 5 రోజులు సంక్రాంతి సెలవులు ఉండనున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉన్నాయి. ఇంటర్ కాలేజీలకు ఇవే సెలవులు దినాలు ఉండనున్నట్లు తెలుస్తోంది. అయితే భోగి పండుగా జనవరి 14న వచ్చింది. ఆ రోజు ఆదివారం కావడం, 15న సంక్రాంతి పర్వదినాన సోమవారం కావడంతో ఒకరోజు సెలవు మిస్ అవుతున్నారు. జనవరి 16న సోమవారం కనుమ పండుగకు ప్రభుత్వం ఆప్షనల్ హాలిడేను ప్రకటించింది.మరోవైపు.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ ఇప్పటికే విడుదలైంది. ఈ క్రమంలో కొత్తగా జెఎన్-1 వేరియంట్ చాపకిందనీరులా విస్తిస్తోంది. రోజురోజుకూ క్రమంగా వైరస్ కేసులు పెరుగుతున్నాయి. దీంతో గ్రామాలకు వెళ్లాలనుకునే వారిలో భయాలు మొదలయ్యాయి.

## కొత్త రేషన్ కార్డులపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు

కరీంనగర్: కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు సంబంధించి ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు స్వీకరిస్తామని నీటి పారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

కొత్త రేషన్ కార్డుల జారీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, రేషన్ కార్డులు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పుడు వచ్చే దరఖాస్తుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులు త్వరలో అందిస్తామన్నారు.

## రాచకొండ పరిధిలో పెరిగిన నేరాల సంఖ్య

గత ఏడాదితో పోలిస్తే 6.8శాతం పెరుగుదల
రాచకొండ కమిషనర్ సుధీ÷- బాబు వెల్లడి

హైదరాబాద్,డిసెంబ్27 రాచకొండ కమిషనరేట్ పరిధిలో నేరాల సంఖ్య పెరిగాయని పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. 2023 సంవత్సరానికి సంబంధించి క్రైమ్ రిపోర్టును రాచకొండ సీపీ బుధవారం మీడియాకు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే 6.8శాతం నేరాల సంఖ్య పెరిగిందన్నారు. గతేడాది 27664 కేసులు నమోదు అవగా.. ఈ ఏడాది 29166 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్ కేసులు 25 శాతం పెరిగాయన్నారు. చైన్ స్నాచింగ్, అత్యాచారం, సాధారణ దొంగతనాలు కేసులు తగ్గాయన్నారు. చిన్నారులపై లైంగిక దాడుల కేసులు, హత్యలు, కిడ్నాప్‌లు పెరిగాయన్నారు. అలాగే డ్రగ్స్ కేసులో 12 మందిపై పీడీ యాక్ట్ నమోదు అయ్యిందన్నారు. డ్రగ్స్ 282 కేసుల్లో 698 మంది అరెస్టు అయినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు. హిళపై నేరాలు 6.65 శాతం తగ్గాయన్నారు. మానవ అక్రమ రవాణా 58 కేసులో 163 మంది అరెస్ట్ అవగా.. ఆరుగురుపై పీడీ యాక్ట్ పెట్టినట్లు చెప్పారు. గేమింగ్ యాక్ట్‌పై 188 కేసులు నమోదు చేయగా వాటిలో 972 మందిని అరెస్ట్ చేశామన్నారు?. ఏడాది నేరాల్లో 5241 కేసుల్లో శిక్షలు ఖరారు అయ్యాయని చెప్పారు. కన్విక్షన్ రేట్ 62 శాతం పెరిగిందన్నారు. 20 కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు పడిందన్నారు. సైబర్ నేరాల్లో 42 మంది అంతరాష్ట్ర, విదేశీ నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. సైబర్ నేరాల్లో నిందితుల బ్యాంక్ ఖాతాలోని 89.92 లక్షలకు నగదును ఫ్రీజ్ చేసి బాధితులకు అప్పగించామన్నారు. ఆపరేషన్ స్మైల్ ద్వారా 64 మంది చిన్నారులను కాపాడామని.. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 136 మంది చిన్నారులను కాపాడినట్లు వెల్లడించారు. 21 బాల్య వివాహాలు నిలిపివేశామన్నారు. మెట్రో రైల్‌లలో 730 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించామన్నారు. కమిషనరేట్ పరిధిలో 16594 కేసులు నమోదు చేశామని.. 2900 మంది డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అయ్యాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు పెరిగాయన్నారు. ఈ ఏడాది 3321 ప్రమాదాలు జరగ్గా 633 మంది మృతి చెందారన్నారు. అలాగే 3205 మందికి గాయాలు అయ్యాయన్నారు. గత యేడాదితో పోలిస్తే 16 శాతం రోడ్డు ప్రమాద మరణాలు పెరిగాయన్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ద్వారా ఈ ఏడాది 56 కేసుల్లో 153 మంది నిందితులను అరెస్ట్ చేశామన్నారు. 71 మంది బాధితులకు విముక్తి కలిగించామని అన్నారు.

# ఢిల్లీలో పొగమంచు



న్యూఢిల్లీ,డిసెంబ్27 ఢిల్లీని పొగమంచు కప్పేసింది. బుధవారం ఉదయం సమయంలో ఆవరించిన పొగమంచు కారణంగా రోడ్లపై వాహనాలు సైతం కనిపించని పరిస్థితి నెలకొన్నది. ఇందిరాగాంధీ

అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఉదయం మూడుగంటల పాటు విజిబిలిటీ జీరో స్థాయికి పడిపోయింది. పొగమంచు దట్టంగా పరుచుకోవడంతో ఢిల్లీ విమానాశ్రయంలో దాదాపు 110 విమాన రాకపోకలపై ప్రభావం చూపింది. అలాగే, 25 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 7 డిగ్రీలకు పడిపోయాయి. ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో చలిగాలులు భయపెడుతున్నాయి. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతుండటంతో వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది.

## శబరి భక్తులకు సౌక్యాలు కల్పించాలి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై

చెన్నై,డిసెంబ్27: రాష్ట్రం నుంచి శబరిమల వెళ్తున్న అయ్యప్ప భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన తన 'ఎక్స్'ఖాతాలో పోస్ట్ చేశారు. శబరిమలకు రాష్ట్రం నుంచి లక్షలాది మంది భక్తులు శబరిమలకు వెళుతున్నారని, కానీ, భక్తులకు తగిన సౌకర్యాలు చేపట్టడంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రద్దీలో గంటల పాటు ఆహారం, నీరు లేకుండా భక్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై సీఎం స్టాలిన్, కేరళ ముఖ్యమంత్రిని సంప్రదించి, రాష్ట్రం నుంచి వెళ్లే అయ్యప్ప భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నామలై డిమాండ్ చేశారు.

## నేడు బెంగుళూరుకు చంద్రబాబు

- భారీగా ఏర్పాట్లు చేసిన కన్నడ టిడిపి

బెంగళూరు,డిసెంబ్27 తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఈనెల 28న బెంగళూరు నగరానికి వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తనను అరెస్టు చేసిన సమయంలో కర్ణాటక ప్రజలు అండగా నిలబడి భారీ నిరసనలతో మద్దతు ఇచ్చిన నేపథ్యంలో ఆయన స్వయంగా కృతజ్ఞతలు తెలియచేయనున్నారు. బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులతోపాటు కర్ణాటకలోని తెలుగుదేశం అభిమానుల తోనూ ఆయన సమావేశం కానున్నారు. ఏపీలో వైసీపీ అరాచక, అవినీతి పాలనపై పోరాడుతూ అక్రమ కేసులో జైలుకెళ్లి విడుదలయ్యాక తొలిసారి బెంగళూరుకు వస్తున్న చంద్రబాబుకు ఘన స్వాగతం పలికేందుకు టీడీపీ ఫోరం శ్రేణులు భారీగా సన్నాహాలు చేస్తున్నాయి. కర్ణాటక రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం అభిమానులు చంద్రబాబు సమావేశానికి హాజరు కావాలని టీడీపీ ఫోరం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. బెంగళూరు సంతమారనహళ్లిలోని వైట్‌ఫీల్డ్-హొళసకోటె రోడ్డులోగల కేఎంఎం రాయల్ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం ఉదయం 10 గంటలకు సమావేశం జరుగుతుందని ప్రకటనలో తెలిపారు. కాగా టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాజగోపాలరెడ్డి, పార్టీ సీనియర్ నేత గురజాల జగన్‌మోహన్, బెంగళూరు టీడీపీ ఫోరంనకు చెందిన కనకమేడల వీరాంజనేయులు, సోంపల్లి శ్రీకాంత్ ఏర్పాట్లను పరిశీలించారు. ఇదిలావుంటే అక్కడి నుంచి బాబు కుప్పం పర్యటనకు వెళ్లనున్నారు.

## ఏడుసార్లు విద్యుత్ ఛాజీల పెంపు

ప్రజలపై రూ.64 వేల కోట్లు భారం: బాబ్జీ

ఏలూరు,డిసెంబ్27: ఏడుసార్లు విద్యుత్ రేట్లు పెంచి ప్రజలపై రూ.64 వేల కోట్లు భారం వేసిన చరిత్ర ఏపీ సీఎం జగన్‌దని తాడేపల్లిగూడెం టీడీపీ ఇన్‌చార్జ్ వలవల బాబ్జీ తెలిపారు. ఏడు సార్లు విద్యుత్ రేట్లు పెంచి ప్రజలపై 64 వేల కోట్లు భారం వేసిన చరిత్ర జగన్ దన్నారు. మద్యం మొత్తం నిషేధిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి , ఇప్పుడు దాని పేరుతో దోపిడీ చేస్తున్నారన్నారు. సీపీఎస్ రద్దు చేస్తానని ఉద్యోగస్తులను అధోగతి పాలు చేశారని వలవల బాబ్జీ అన్నారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ, మున్సిపల్ సిబ్బంది, వలంటర్లును నమ్మించి మోసం చెయ్యడంతో వారంతా రోడ్ల మీదకు వచ్చి ఆందోళనకు దిగుతున్నారన్నారు. చాలా మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి రాజీనామా చేసి బయటకు వస్తున్నారన్నారు. వైసీపీ అంటే మునిగిపోయే నావ అని వలవల బాబ్జీ పేర్కొన్నారు.

## విద్యారంగానికి సిఎం జగన్ అధిక ప్రాధాన్యం

- ట్యాబ్‌ల పంపిణీపై ఎమ్మెల్యే రాపాక



అంబేద్కర్ కోనసీమ,డిసెంబర్27 విద్య కోసం ప్రభుత్వం చేసే ఖర్చు, రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదని రాజోలు ఎంఎల్ఏ రాపాక వరప్రసాదరావు అన్నారు. అందువల్లే విద్య

కోసం ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికైనా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి

సిద్దంగా ఉన్నారని స్పష్టం చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇప్పటికే వేలాది కోట్ల రూపాయలను విద్య కోసం వెచ్చించడం జరిగిందని, ఇది మానవ వనరుల కోసం పెట్టిన పెట్టుబడి అని చెప్పారు. ప్రాథమిక విద్యతోపాటు, ఉన్నత విద్యకు కూడా సమాన ప్రాధాన్యత కల్పించామన్నారు. మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేవిధంగా అత్యున్నత శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లన్న జాతర ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

– పార్కింగ్ స్థలాలు గుర్తింపు



హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఐనవోలు మల్లన్న దేవాలయంలో వైభవంగా నిర్వహించే జాతర ఏర్పాట్లను బుధవారం అధికారులు పరిశీలించారు. దేవాలయ కార్యనిర్వాహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో స్వామివారి ఆలయ ప్రాంగణంలో అధికారులు పర్యటించారు. పార్కింగ్ స్థలాలుగా ప్రక్కనే ఉన్న అంగడి కేంద్రం, గర్నేపెల్లి దారి, వెంకటాపురం దారి, సింగారం దారి, తాత్కాలిక బస్టాండ్ ఆవరణంలో వాహనాల పార్కింగ్ స్థలాలుగా గుర్తించారు. దేవాలయ ఆవరణంలోని తాత్కాలిక క్యూలైన్లు, పందిర్లు, స్నానపు ఘట్టాలు, వాటర్ సప్లై ఏర్పాట్లను ఆర్డీఓ రమేష్, సీఐ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ రవి కుమార్, తహశీల్దార్ విక్రమ్ కుమార్ పరిశీలించారు. వారి వెంట దేవాలయ అకౌంటెంట్ కిరణ్ కుమార్, దేవాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.
సంక్షేమ పథకాల పంపిణీకి పార్టీల ప్రమేయం లేదు

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసిన మహిళా నాయకులు



నర్సంపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మహిళా సమన్వయ సమితి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని వారు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు చేయూతనిచ్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తొమ్మిదిన్నర సంవత్సరాల తర్వాత ప్రజల పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ తప్పనిసరిగా సేవలు అందిస్తానని మహిళా సభ్యులకు హామీ ఇచ్చారు. సన్మానించిన వారిలో అధ్యక్షురాలు చిలువేరు రజని భారతి, కార్యదర్శి గొర్రె రాధ, ఎస్కే కాజాబి, జాటోతు ఉష, సుంకరనేని జానకి, వజినపెల్లి శారద, కోమటి సరోజన, తక్కెళ్ళపల్లి ఉమాదేవి, ఎస్.కె వహీదా, గోపాలపు పద్మ, వడ్లకొండ స్వరూప, ముత్యాల జ్యోతి, కాజీపేట అనిత, శంకరబోయిన యశోద, సుందరగిరి పుష్పలీల, బొంకూరు హైమా, దాసరి రమణ, చిప్ప మంజుల, మండల కాంతమ్మ, ఓదెల రాజేశ్వరి, పావని తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

– : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలోని రైతు వేదికలో బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో 35 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ, ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పిటిసి మార్గం బిక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, గ్రామ స్థాయి, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అభయహస్తం సద్వినియోగం చేసుకోండి

– శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: నర్సంపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మండల రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, నోడల్ ఆఫీసర్లు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభయహస్తం అమలు తీరుపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. అభయహస్తం లబ్ధిదారులను ఎంపిక చేయడానికి శాంతియుతంగా ప్రజలతో మమేకమై సలహాలు, సూచనలు చేస్తూ, ఎంపిక కొనసాగించాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించాలని సూచించారు. 28వ, తేదీ నుండి మధ్యలో 1వ, తేదీ మినహాయించి, తిరిగి 6వ తేదీ వరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలోని ప్రతి డివిజన్లో అధికారులు అభయహస్తం దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దు తమ ఇంటికే దరఖాస్తు ఫారాలను ప్రభుత్వంమే అందిస్తుందని చెప్పారు. జిరాక్స్ సెంటర్లు, మీ సేవల చుట్టూ తిరిగి డబ్బు ఖర్చు పెట్టుకోవద్దని తెలిపారు. ప్రజలను పీడించి, ఆర్థిక నష్టాలు కల్పించే ప్రభుత్వం వారిది కాదన్నారు. ప్రజల వద్దకే పాలనగా భావించి, ప్రజలు మెచ్చే నాయకత్వాన్ని కొనసాగించేదే వారి ప్రభుత్వం అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నాయకులమన్న విషయాన్ని మర్చిపోయి సేవకులుగా వ్యవహరించే అలవాటు ఉన్న కారణంగానే ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించారని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రజలకు సేవలు అందించాలని ఇలాంటి కార్యచరణ రూపొందించిన అందులో భాగస్వామ్యం వహించే అధికారులు జాప్యం చేయకుండా విధులు కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణే లక్ష్యం

– వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ క్రైం, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నివారణే లక్ష్యంగా ప్రతీ పోలీస్ అధికారి పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో వార్షిక నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముందుగా సుధీర్ఘంగా పెండింగ్లో ఉన్న కేసులకు సంబందించిన స్థితిగతులను పోలీస్ కమిషనర్ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసులను పూర్తి చేయడంలో తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ముందుగా ఎన్నికలను విజయవంతం చేసినందుకు అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనాలు తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వృత్తిని దైవముగా భావించి, మీ పనితీరులో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఎవరైనా విధుల్లో అలసత్వం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు కృషి చేయాలన్నారు. స్టేషన్ అధికారులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసుల పూర్తి సమాచారాన్ని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

శాంతి భద్రతల అంశాలను పోలీస్ కమిషనర్ ప్రస్థావిస్తూ వరంగల్ పోలీస్ కమిషరేట్ పరిధిలో మత్తు పదార్థాలను కట్టడి చేయాల్సిన అవసరం వుందన్నారు. భూ కబ్జాలపై అధికారులు దృష్టి పెట్టడంతో పాటు అదే పనిగా భూ కబ్జాలకు పాల్పడే వారిని గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నేరాలు అధికంగా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విజుబుల్ పోలిసింగ్ అవసరమన్నారు. నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలి, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సి ముందస్తు చర్యలు, సంబంధిత అధికారుల దృష్టి తీసుక వెళ్లాలని ఆదేశించారు. కొత్త సంవత్సరం వేడుకలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి, వేడుకల నిర్వహణపై ప్రజలు సమయపాలన పాటించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త సంవత్సర వేడుకల వేళ ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం రేపటి నుండి నిర్వహిస్తున్న ప్రజా పాలన జరిగే ప్రదేశాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి, శాంతి భద్రత సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం శాసనసభ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో ప్రతిభ కనబరిచిన ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలకు పోలీస్ కమిషనర్ ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ సమావేశంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్ బారి, సీతారాం పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి పడిపూజ: పాల్గొన్న అరూరి



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామం అయ్యప్ప సేవా సమితి అధ్వర్యంలో బుధవారం అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ హాజరైనారు. అయ్యప్ప స్వామికి నిర్వహించిన పడిపూజ కార్యక్రమాన్ని చివరి దశ వరకు వీక్షించారు. వారితో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి పూజా విధానాన్ని వీక్షించి స్వామివారి కృపకు పాత్రులైనారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, మార్కెట్ చైర్మన్ స్వామి రాయుడు, మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, సర్పంచ్ పునుగోటి భాస్కర్ రావు, మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ, ఉప సర్పంచ్ రాజ మౌళి, నాయకులు రంగారావు, రాములు, నిరంజన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన అరూరి



ఐనవోలు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మండలంలోని ఒంటి మామిడిపల్లి గ్రామానికి చెందిన గోనె మధు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ వారి కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఐనవోలు గ్రామానికి చెందిన పత్రిక విలేకరి తాటికాయల రమేష్ తల్లి ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం పున్నేల్ గ్రామానికి చెందిన మహమ్మద్ అఫ్జల్ అనారొగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట హనుమకొండ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, మండల పార్టీ అధ్యక్షులు శంకర్ రెడ్డి, మండల రైతు బందు కో ఆర్డినేటర్ సమ్మయ్య, ఎంపీటీసీలు రాజు, కల్పన మధుకర్, అరుణ్, సర్పంచ్ కుమారస్వామి, ఆత్మ డైరక్టర్ రాజు, మండల ప్రచార కార్యదర్శి కోమలత, నాయకులు రాజు, తిరుపతి, మల్లారెడ్డి, కుమారస్వామి, రాజారపు రాజు, కుమార్, రాజబాబు తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాల పంపిణీకి పార్టీల ప్రమేయం లేదు

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి



రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మొట్టమొదటిగా ప్రజలు గుర్తు పెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటే ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సంక్షేమ పథకాలకు పార్టీలతో ప్రమేయం లేదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి పథకం నుండి మంజూరైన 1లక్ష నూట పదహారు రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కల్యాణ లక్ష్మీ పథకం ఎంతో దోహద పడుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పారు. పార్టీల ప్రమేయంతో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించకుండా దారి మళ్లించే ప్రభుత్వం వారిది కాదన్నారు. వచ్చిన పథకాలను పంపిణీ చేయకుండా కాలయాపన చేసే పాలన వారిది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాలకు 6 గ్యారెంటీ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందేలా అధికారులు పని చేయాలని ఆదేశించారు. నూతనంగా రాజకీయంలోకి రంగ ప్రవేశం చేసిన తనపై నమ్మకంతో ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అత్యవసరమైన ఏ సమస్యలున్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. న్యాయం చేస్తానని నమ్మి అవకాశం ఇచ్చిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సరైన సేవలు అందిస్తానని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపిడిఓ జి కిషన్ నాయక్, సర్పంచ్లు గారే నర్సయ్య, సుదూల దేవేందర్, లెతాకుల సుమతియాదవ రెడ్డి, భూక్యా భద్రు నాయక్, నలమాస సారయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, కందికట్ల రాధమ్మ రాజయ్య, వెంకన్న, భూక్య గోవింద్ నాయక్, నాయకులు జటోత్ హామ్యా నాయక్, మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, నర్సింహా రెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు సేవలు అందిచడంలో ముందుండాలి



భీంపూర్ ,ఆదిలాబాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భీంపూర్ పరిధిలోని అంతర్బంద్ హెల్త్ వెల్నెస్ సెంటర్ ను సందర్శించి పలు రికార్డులు, రిజిస్ట్రేషన్ రిపోర్ట్ లను పరిశీలించడం జరిగిందని మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్ తెలిపారు. అనారోగ్యం కారణంతో వచ్చిన ప్రతి వ్యక్తిని చెప్పిన లక్షణాలను బట్టి పరీక్షించి, అవసరమైనచో రక్తపూతలను, రక్తపరీక్షలను నిర్వర్తించాలని తగు విధమైన ఆరోగ్య సలహాలు సూచనలు తెలియపరచాలని,తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యాధికారితో పరీక్షింప చేయాలని ఉపకేంద్ర సిబ్బందికి సూచించారు, ఆతర్వాత "మన సంకల్పం వికసిత భారత్"అంతర్బంద్, జెల్కోరి గ్రామంలలో పాల్గని అందరు ఆబాకార్డులు కలిగి ఉండాలని లేని వారు సంబందిత ఆశా, ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించినట్లైతే వారు క్రియోట్ చేసి ఇవ్యగలరని,ఈ కార్డు వల్ల అనారోగ్య అత్యవసర పరిస్థితుల్లో, శస్త్రచికిత్సల సమయంలో ప్రతి ఒక్కరికీ ఉచిత సేవలు పొందడానికి అవకాశం ఉంటుందని,30 సంవత్సరాలు, ఆపైబడిన వారందరు అసంక్రామిత వ్యాధుల పరీక్షలు మా ఆశా ఆరోగ్య కార్యకర్తలు,యం.యల్.హెచ్.పీ లతో చేయించుకోవాలని వ్యాధినిర్ధారణ తర్వాత వైద్యాధికారి గారి పరీక్షలు సూచనల ప్రకారంగా క్రమం తప్పకుండా మందులను సూచించిన వ్యాయామాలను నిత్యం చేయాలని,రెండు నెలల నుండి తగ్గని జ్వరం, దగ్గు,తెమడలో/కళ్ళెలో రక్తం ఉన్నయెడల, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం జరిగినట్లైతే మా ఆశ, ఆరోగ్య కార్యకర్తలను,యం.యల్.హెచ్.పీలను సంప్రదించినట్లైతే వారు తెమడ పరీక్షలను నిర్వహిస్తారు, ఒకవేళ వ్యాధి నిర్ధారణ ఐనట్లైతే వెంటనే మందులను పంపిణీ చేసి నిత్యం పర్యవేక్షణ చేయగలరని, గిరిజనులకు సికెల్ సెల్ అనీమియా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి పరీక్షలను చేసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో పర్యవేక్షకులు బి.గంగాధర్,యం.యల్.హెచ్.పి జి.సంధ్యారాణి, ఆరోగ్య కార్యకర్త జి.విజయలక్ష్మి, ఉపకేంద్ర ఆశాకార్యకర్తలు సీతాబాయ్, హిమబిందు,అనసూయ,గుణాదేవి, పాల్గొన్నారు

# పభుత్వం ల్యాబ్ టెక్నీషియన్ సమస్యలను పరిష్కరించాలి



మేడ్చల్ మల్కాజ్గిరి: తెలంగాణ నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు నరసింహ అన్నారు బుధవారం సాయంత్రం ఉప్పల్ రింగ్ రోడ్ లోని ప్రైమరీ హెల్త్ సెంటర్లో జిల్లా కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్లు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు.

వేతనాలు సరైన సమయానికి రాకపోవడంతో అనేక రకాల ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు పని దినాల్లో పని చేయవలసి ఉంటుందని కానీ సెలవు దినాల్లో కూడా పనిచేయడం అన్నది ప్రభుత్వం ఆలోచించి సెలవు దినాలు సెలవు ప్రకటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, కుమార్, పావని, నాగలక్ష్మి, రేవతి, ఉమా, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలో అమ్మోనియా గ్యాస్ లీక్


## - 12మందికి అస్వస్థత



చెన్నై, తమిళనాడులోని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ పరిశ్రమలో మంగళవారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. ఈ పరిశ్రమలోని పైపులైన్ నుంచి అమ్మోనియా గ్యాస్ లీకవ్వడంతో 12 మంది అస్వస్థతకు గురయ్యారు. అమ్మోనియా అన్‌లోడ్ చేస్తున్న సబ్-సీ పైప్‌లైన్‌లో లీకులు ఏర్పడినట్లు తెలుస్తుంది.కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఒక ప్రైవేట్ కంపెనీ ఎన్నూర్‌లో ఉంది. ఈ పరిశ్రమలో ఎరువులు తయారీ జరుగుతుంది. ఇందుకు అమ్మోనియాను ముడిసరుకుగా వాడతారు. అయితే.. మంగళవారం అర్ధరాత్రి 12:45 సమయంలో సముద్ర తీరంలో పైప్‌లైన్ ప్రీ-కూలింగ్ ఆపరేషన్ జరుగుతుండగా, పైప్‌లైన్ నుంచి అమ్మోనియా గ్యాస్ లీక్ అయింది. ఘాటైన గ్యాస్ వాసన వ్యాపించడంతో స్థానిక పెరియకుప్పం, చిన్నకుప్పం గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడ్డారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. వెంటనే అప్రమత్తమైన ఆరోగ్య శాఖా అధికారులు.. ఆయా గ్రామాల్లో అంబులెన్స్‌లు, ఇతర ట్రాన్స్‌పోర్టు సదుపాయాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 12 మంది ఆస్పత్రిలో చేరినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు వెల్లడించారు. గ్యాస్ లీకేజీతో స్థానిక గ్రామాల ప్రజలను పునరావాస ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.


# కొవిడ్ కలవరం

## - అప్రమత్తమైన వైద్య సిబ్బంది



పార్వతీపురం, జిల్లాలో తొలి కొవిడ్ కేసు నమోదైంది. జియ్యమ్మవలస మండలంలో ఓ మహిళాకు కరోనా నిర్ధారణ అయినట్లు డీఎంహెచ్‌వో బి.జగన్నాథరావు తెలిపారు. దీంతో వైద్య సిబ్బంది అప్రమత్తమైంది. ఈ మేరకు జియ్యమ్మవలస పీహెచ్‌సీ వైద్యాధికారి పి.జగదీష్ తన సిబ్బందితో కలిసి జియ్యమ్మవలస మండలంలో ఆ గ్రామానికి వెళ్లారు. కొవిడ్ లక్షణాలు ఉన్నవారికి వివిధ పరీక్షలు చేశారు. అయితే అందరికీ నెగిటివ్ రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. అసలు ఆ గ్రామానికి చెదిన 12 మంది అయ్యప్ప భక్తులు శబరిమలకు వెళ్లి బుధవారం తిరిగి ఇళ్లకు చేరుకున్నారు. వారిలో భార్యాభర్తలు శుక్రవారం పార్వతీపురం వెళ్లేటప్పుడు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. దీంతో మహిళ తలకు గాయం కావడంతో జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. పరిస్థితి మెరుగవకపోవడంతో విజయనగరం మహారాజా ఆసుపత్రికి రిఫర్ చేశారు. వారు అక్కడి నుంచి విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. వైద్యులు ఆమెకు ఆదివారం సాయంత్రం కొవిడ్ టెస్టు చేయగా జెఎన్-1 కొత్త వేరియంట్ ఉన్నట్లు గుర్తించి తగు జాగ్రత్తలతో చికిత్స అంది స్తున్నారు. ప్రస్తుతం ఆమె కోమాలో ఉన్నట్లు వైద్యులు తెలిపారని జియ్యమ్మ వలస పీహెచ్‌సీ వైద్యాధికారి జగదీష్ చెప్పారు. ఆ గ్రామంలో అందరికీ టెస్టులు చేశామని, ఎవరికీ కరోనా నిర్ధారణ కాలేదని ఆయన వెల్లడించారు. గ్రామస్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు

# మరో కొవిడ్ కేసు నమోదు



ఏలూరు, జిల్లాలో మరో కొవిడ్%--%19 పాజిటివ్ కేసు నమోదైంది. ముదినేపల్లి పీహెచ్ సీ పరిధిలోని 28 ఏళ్ల వ్యక్తి అనుమానిత లక్షణాలతో బాధ పడుతుండగా, విజయవాడలో టెస్టు చేయించుకోగా కొవిడ్ పాజిటివ్‌గా నిర్దారణ అయిందని డీఎంహెచ్‌వో కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఆ వ్యక్తి హెూం ఐసొలేషన్‌లో స్థానిక వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఇంతకుముందు ఏలూ రులో ఓ వైద్యునికి కొవిడ్ పాజిటివ్ నిర్ధారణ కాగా, వైరస్ ఏ వేరియంట్‌కు చెందిందో తెలుసుకునేందుకు శ్వాబ్ నమూనాను జీనోమ్ సీక్వెన్సింగ్ నిమిత్తం విజయవాడలోని స్టేట్ ల్యాబ్‌కు పంపించారు. ఆ నివేదిక రావాల్సి వుంది. ఏలూరు ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో ఐసోలేషన్ వార్డు ప్రారంభించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేశారు. పాజిటివ్ కేసులు అధికంగా వస్తే ఎలా ట్రీట్ చేయాలో సన్నద్ధత కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు.

# మళ్లీ ఆస్పత్రిలో చేరిన ప్రముఖ హీరో



తమిళనాట సినీ ఫాలోయింగ్తో పాటు పొలిటికల్ ఇమేజ్ కూడా ఉన్న నాయకులలో విజయ్ కాంత్ ఒకరు. ఆయన ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు ప్రాణం పోసి లక్షల మంది అభిమానులను సంపాదించుకున్నాడు. అయితే డీఎండీకే అధినేత విజయకాంత్ ఈ మధ్య కాలంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. తాజాగా మరోసారి విజయ్ కాంత్ హాస్పిటల్లో చేరినట్లు తెలుస్తోంది. రెగ్యూలర్ చెకప్ కోసమే ఆయన ఆసుపత్రిలో చేరినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. రెండు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారని సమాచారం. కాగా, విజయకాంత్ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో 20 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే. ఇటీవలే ఆయన డిశ్చార్జ్ అయ్యారు

# నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయండి

## ఆదిలాబాద్ నేషనల్ హెల్త్ మిషన్ సంఘం ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం




ఆదిలాబాద్, తెలంగాణ మహిళ శ్రీ శిశు సంక్షేమ మరియు గ్రామపంచాయతీ శాఖ మంత్రి ధనసరి అనసూయ ని నేషనల్ హెల్త్ మిషన్ ఆదిలాబాద్ సంఘం ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దొంతుల ప్రవీణ్ నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను మంత్రి ధనసరి అనసూయ సీతక్కకు వివరించారు. నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య శాఖ లో పనిచేస్తు అన్ని అర్హతలు ఉండి చాలా వరకు, స్టేట్ సెలక్షన్, జిల్లా సెలక్షన్ ద్వారా తగిన అర్హతలు ఉండి గత 10సంవత్సరాల పై నుండి 40కి పైగా హెూదాలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నిర్విరామంగా స్వరాష్ట్రం లో మా సేవలను అందిస్తున్నామని తెలిపినారు. ఆగస్టు 2023 లో జరిగిన అసెంబ్లీ సమావేశం సమయంలో తమకు ఫోన్ చేయడం జరిగిందని తెలిపారు ఆదిలాబాద్ జిల్లాకు వచ్చినప్పుడు తప్పకుండా తమను కలిసి శరణు వివరించారని ఆ సమయంలో చెప్పినట్టు ప్రవీణ్ మంత్రికి గుర్తు చేశారు. మీ సమస్యను పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తానని చెప్పారు అంతేకాకుండా జిల్లాలో ఎంతమంది నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు పనిచేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు సంబంధిత అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా మంత్రి సీతక్క తెలిపినట్లు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# కోవిడ్ లక్షణాలతో విశాఖలో మహిళ మృతి

విశాఖపట్నం, విశాఖలో ఓ మహిళ కోవిడ్ పాజిటివ్‌తో మృతి చెందిందన్న వార్త ప్రజలను కలవరపరిచింది. విశాఖ నగరంలోని కంచరపాలేనికి చెందిన మహిళ (51) ఈ నెల 22న అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్‌తో పాటు తీవ్రమైన కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో, మల్టీ ఆర్గాన్ డిస్ఫంక్షన్ సిండ్రోమ్‌తో బాధపడుతూ ఛాతీ ఆస్పత్రిలో చేరారు. ఆమెకు పరీక్షలు చేయగా ఆర్‌టిపిసిఆర్‌లో కోవిడ్ పాజిటివ్ వచ్చింది. అనంతరం ఆమెను డయాలిసిస్ కోసం కెజిహెచ్‌కు ఈ నెల 24న తరలించారు. మంగళవారం ఉదయం ఆమె మృతి చెందారు. కోవిడ్‌తోనే ఆమె మరణించినట్టు ప్రచారం జరిగిందోవిడ్ మరణమని భావించరాదు : కెజిహెచ్ ఆమెది కోవిడ్ మరణమని భావించరాదని కెజిహెచ్ సూపరింటెండెంట్ పి.అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆమె ఆస్పత్రిలో చేరాక ఉత్తమ చికిత్స అందించామని తెలిపారు. ఆమె మరణానికి ముందే చాలా వ్యాధులతో బాధపడుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వాటి వల్ల సంభవించిన మరణమే తప్ప, కేవలం కోవిడ్ వల్ల మాత్రమేనని భావించరాదని నిపుణులు అభిప్రాయపడుతున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు. మృతురాలి కోవిడ్ పరీక్షా ఫలితాలను జినోమ్ నిర్ధారణకు విజయవాడ సెంట్రల్ లేబొరేటరీకి పంపించామని, వాటి ఫలితాల కోసం వేచి చూస్తున్నామని పేర్కొన్నారు. కోవిడ్ కేసుల పట్ల ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రజలంతా తగు జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని అన్నారు. ఉమ్మడి విజయనగరంలో కరోనా కేసులు పార్వతీపురం మన్యం జిల్లా, విజయనగరం జిల్లాల్లో తొలి కరోనా కేసులు నమోదయ్యాయి. పార్వతీపురం మన్యం జిల్లా జియమ్మవలస మండలం కుందరతిరువాడకు చెందిన ఓ మహిళ భర్త ఇటీవల శబరిమలకు వెళ్లి వచ్చారు.



తమ బంధువులకు ప్రసాదాలు పంచే క్రమంలో బైక్ యాక్సిడెంట్‌లో ఆమె గాయపడ్డారు. వైద్యం కోసం విశాఖకు వెళ్లగా..అక్కడ పరీక్షించిన వైద్యులు ఆమెకు కరోనా సోకినట్లు నిర్ధారించారు.విజయనగరం జిల్లా డెంకాడ మండలానికి చెందిన ఓ మహిళ అనారోగ్యంతో విజయనగరంలో ఓ ఆస్పత్రికి వెళ్లారు. వైద్యుల సూచన మేరకు విశాఖ కెజిహెచ్‌కు వెళ్లారు. అక్కడ పరీక్షలు చేయగా కరోనా సోకినట్లుగా నిర్ధారించామనిడిఎంహెచ్ఒఎస్.భాస్కరరావు తెలిపారు.






# 12నే గుంటూరు కారం రిలీజ్

## కొత్త పోస్టర్‌తో క్లారిటీ ఇచ్చిన యూనిట్

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషనలో అతడు, ఖలేజా చిత్రాల తర్వాత ముచ్చటగా తెరకెక్కుతున్న మూడవ చిత్రం గుంటూరుకారం. సినిమా మొదలైన దగ్గరి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తూ వస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా పోస్టర్స్ విడుదల చేసి సినిమాపై అంచనాలను మరింతగా పెంచేశారు. ఫ్యామిలీ యాక్షన్ ఎంట్‌టైనర్‌గా వస్తున్నఈ సినిమాను త్రివిక్రమ్ సొంత బ్యానర్ హారిక హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా, రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, హైపర్ ఆది, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తుండగా తమన్ సంగీతం అందిస్తున్నాడు.

ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన రెండో పాట ఏం బాగోలేదంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోవడంతో ఈ పాటకు లిరిక్స్ అందించిన రామజోగయ్య శాస్త్రి వంటి వారు సామాజిక మాధ్యమం ఎక్స్‌కు గుడ్‌బై చెప్పాల్సి వచ్చింది. అదేవిధంగా ఈ విషయంలో నిర్మాత చేసిన ఓ ట్వీట్ తీవ్ర వివాదానికి దారి తీయగా అఖరుకు మహేశ్‌బాబు ఎంట్రీ అయి యూనిట్‌పై ఆసహనం వ్యక్తం చేసినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆ వార్తలన్నింటికీ పుల్‌స్టాప్ పెడుతూ చిత్ర యూనిట్ రెండు రోజుల క్రితం శ్రీలీలతో కలిసి మహేశ్ మాస్ డ్యాన్స్ పాటకు సంబంధించిన ఫొటో విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అప్పటి వరకు సినిమాపై వస్తున్న నెగిటివిటీని తగ్గించింది. తాజాగా బుధవారం ఉదయం గుంటూరు కారం సినిమా నుంచి మహేశ్‌బాబు స్టైలిష్ లుక్స్ పోస్టర్స్‌ని విడుదల చేసి జనవరి 12న వస్తున్నాం అంటూ ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్స్‌తో సినిమాపై హైప్ పెంచుతూనే అభిమానుల్లో క్రేజ్ తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు. అంతేగాక ఈ లుక్స్ విడుదల చేయడం ద్వారా సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టినట్టు తెలుస్తుంది.




# ఈగిల్‌తో కొత్త రవితేజను చూస్తారు

రవితేజ, శ్రీలీల జంటగా నటించిన 'ధమాకా' చిత్రం విడుదలై ఏడాది పూర్తయింది. నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. అలాగే తన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై రవితేజ హీరోగా ఆయన నిర్మించిన 'ఈగల్' చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా రవితేజ 'ఈగల్' సినిమా గురించి మాట్లాడుతూ 'కార్తీక్‌ను ఛాయాగ్రాహకుడిగా చూశాం. ఈ సినిమాతో దర్శకుడిగా చూస్తాం. ఇందులో కొత్త రవితేజ కనిపిస్తాడు. అలాగే హీరోయిన్ కావ్యా థాపర్ కూడా. దేవ్ జాంద్ చాలా మంచి సంగీతం ఇచ్చాడు. తను గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నా. విశ్వప్రసాద్‌గారితో ప్రయాణం కొనసాగుతుంది' అన్నారు రవితేజ. 'ఈ ఏడాది రెండు వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఒకటి 'ధమాకా', మరొకటి 'ఈగల్'. రెండింటిలో ఒకరే హీరో అయినా ఇద్దరు భిన్నమైన నటులతో పని చేసినట్లు అనిపించింది. 'ధమాకా' నాకు డిఫరెంట్ ఫిల్మ్. దానికి భిన్నమైన చిత్రం 'ఈగల్'. ఈ అవకాశం ఇచ్చిన రవితేజగారికి, నిర్మాతలు విశ్వప్రసాద్, వివేక్‌గార్లకు కృతజ్ఞతలు' అని చెప్పారు దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని. 'గత ఏడాదిని బ్లాక్ బస్టర్‌తో ఎండ్ చేశాం. కొత్త సంవత్సరాన్ని మరో బ్లాక్ బస్టర్‌తో మొదలుపెడతాం. 'ఈగల్' మంచి ఎంటర్‌టైనర్. రవితేజగారి బిగ్ మాస్ అవతార్‌తో చాలా అద్భుతంగా ఉంటుంది' అన్నారు విశ్వప్రసాద్.

# ఫిబ్రవరి 2న బ్యాండ్ మేళం



సుహాస్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' కు రిలీజ్ డేట్ ఫిక్సయింది. ఈ సినిమాలో మ్యారేజ్ బ్యాండ్ లీడర్ మల్లి క్యారెక్టర్‌లో సుహాస్ కనిపించనున్నారు. 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా దుశ్యంత్ కటికినేని దర్శకత్వంలో తెరకెక్కుతోంది. కామెడీ డ్రామా నేపథ్యంలో రూపుదిద్దుకుంటోన్న ఈ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా విడుదల తేదీని తాజాగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుపుతూ ఓ ఆసక్తికరమైన పిక్‌ని మేకర్స్ వదిలారు. ఈ పిక్‌లో గుండుతో ఉన్న సుహాస్.. అద్ధం ముందు నిలబడినట్లుగా చూపించారు. అయితే అద్దంలో మాత్రం జుట్టుతో ఉన్నట్లుగా కనిపిస్తుండటం చూస్తుంటే.. ఇదే సినిమాకు కీ పాయింట్ అనేది అర్థమవుతోంది. వైవిధ్యమైన కథా కథనాలతో తెరకెక్కిన ఈ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా థియేటర్స్‌లో ఆడియెన్స్‌కు యూనిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇస్తుందని చిత్రబృందం ఆశిస్తోంది.–




# బార్బీ లాల్‌గా కాజల్

ముంబై నుంచి వచ్చి తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది కాజల్ అగర్వాల్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది టాప్ హీరోయిన్‌గా తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండే ఈ భామ సెకండ్ ఇన్సింగ్స్‌లో కూడా ఏ మాత్రం తగ్గదేలే అంటోంది. ఇటీవలే స్లీవ్ లెస్ టాప్‌లో సంప్రదాయ చీరకట్టులో ధగ ధగ మెరుస్తున్న స్టిల్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాయి. తాజాగా ఈ కలువ కండ్ల సుందరి బార్బీ డాళ్‌గా మారిపోయింది. గ్రే షార్ట్, బ్లూ టాప్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. కాజల్ అగర్వాల్ ఈజ్ బ్యాక్ అన్నట్టుగా ఉన్న తాజా స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. 2023లో భగవంత్ కేసరి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది కాజల్. ఈ భామ ప్రస్తుతం శంకర్–కమల్ హాసన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ బ్యూటీ మరోవైపు హిందీలో ఉమ, తెలుగులో సత్యభామ సినిమాల్లో నటిస్తోంది. మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఇండియన్ 2లో తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందని, సత్యభామ కోసం లేట్‌నైట్ షూట్స్‌కు వెళు న్నానని ఇటీవలే చిట్‌చాట్‌లో చెప్పిన విషయం తెలిసిందే.

# ఎస్..ఉగ్రం కథనే సలార్‌గా మలిచా

## దర్శకుడు ప్రశాంత్ నీల్ వెల్లడి



సలార్ కథ విషయంలో క్లారిటీ ఇచ్చారు దర్శకుడు ప్రశాంత్ నీల్. చాలా రోజులుగా ఆడియన్స్‌ను కన్‌ఫ్యూజ్ చేస్తున్న విషయంపై కుండబద్దలు కొట్టేశారు. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు. ÷నైల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు. ఫైనల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఎస్... ఉగ్రం కథ, సలార్ కథ ఒకటే అంటూ అసలు విషయం బయట పెట్టారు ప్రశాంత్ నీల్. కానీ మేకింగ్, టేకింగ్, టెక్నికల్ వాల్యూస్ ఇలా ప్రతీ దాంట్లో ఉగ్రంకు సలార్‌కు చాలా డిఫరెన్స్ ఉంటుందని చెప్పారు. జస్ట్ ఆ కథలో సోల్ మాత్రమే తీసుకొని ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల స్థాయికి తగ్గట్టుగా కొత్త ట్రీట్మెంట్‌తో సలార్‌ను రూపొందిం చానని చెప్పారు. ఎన్నో కథలు సిద్ధంగా ఉన్న సలార్‌కు ఉగ్రం కథనే ఎంచుకోవాడానికి రీజన్ ఏంటో కూడా చెప్పారు ప్రశాంత్ నీల్. ఉగ్రం ఆయన తొలి సినిమా, అలాగే ఆ సినిమా విషయంలో ఎన్నో ఇబ్బందులు ఫేస్ చేశారు ప్రశాంత్ నీల్. ఆ సినిమా మేకింగ్ కోసం నాలుగేళ్లు కష్టపడ్డారు. రిలీజ్ విషయంలోనూ సమస్యలు ఎదురయ్యాయి. రిలీజ్ తరువాత సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినా.. పైరసీ కారణంగా సినిమా అనుకున్న స్థాయిలో పెర్ఫామ్ చేయలేదు. అందుకే మరోసారి ఆ కథ సత్తా ఎంటో చూపించాలన్న ఉద్దేశంతో అదే పాయింట్‌తో సలార్‌ను రూపొందించానని చెప్పారు.